

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
శుక్రవారం 19, ఏప్రిల్ 2024
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం



## అంగరంగ వైభవంగా..
# మహాపట్టాభిషేకం

-పట్టు వస్త్రములు సమర్పించిన రాష్ట్ర గవర్నర్ సిపి రాధాకృష్ణన్

-పవిత్ర గోదావరి నది జలాలతో స్వామివారి పాదాలు కడిగి అభిషేకించినా అర్చకులు వేద పండితులు...



2 లో..



భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్ ):- శ్రీ సీతారాముడి మహా పట్టాభిషేకం భద్రాద్రి లో అంగరంగ వైభవంగా జరిగింది..ఈ మహా వేడుకను వీక్షించిన భక్తజనం పులకించిపోయారు.. భద్రాద్రిలో జరిగిన శ్రీరామ మహా పట్టాభిషేకం నకు రాష్ట్ర గవర్నర్ రాధాకృష్ణన్ పట్టాభి రాముడికి రాజా వస్త్రములు సమర్పించారు.దక్షిణ అయోధ్యగా బాసిల్లిన భద్రాచలంలో శ్రీ రాము లోరీ పెళ్లి వేడుక జరిగిన మరుసటి రోజే శ్రీరాముడి మహా పటాభిషేకం జరపడం భద్రాచలం ఆలయంలో ఆనవాయితీగా వస్తుంది...

## లంచం తీసుకుంటూ పట్టుబడిన భద్రాద్రి పోలీసులు



2 లో..

భద్రాచలం సూర్య( మేజర్ న్యూస్): గురువారం భద్రాచలం పట్టణ పోలీసులు లంచం తీసుకుంటుండగా ఎసిబి వరంగల్ డి.ఎస్.పి సాంబయ్య రెడ్ హ్యాండ్ గా పట్టుకొని పోలీసులను అరెస్టు చేశారు..వరంగల్ ఏసీబీ సాంబయ్య డి.ఎస్.పి మీడియాకు తెలిపిన వివరాలు ఈ క్రింది విధముగా ఉన్నాయి..



## శ్రీరామనవమి మహా పట్టాభిషేకం వేడుకలు విజయవంతం

జిల్లా యంత్రాంగాన్ని అభినందించిన సమాచార శాఖ దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు

2 లో..

# శ్రీరామనవమి మహా పట్టాభిషేకం వేడుకలు విజయవంతం











.శ్రీ సీతారాములోరి కళ్యాణానికి తెలంగాణ సర్కార్ తరపున ముఖ్యమంత్రి దంపతులు లేదా ప్రభుత్వ అధికారులు పట్టు వస్త్రములు సమర్పిస్తారు..పట్టాభిషేకానికి రాష్ట్ర గవర్నర్ పట్టాభి రాముడికి పట్టు వస్త్రములు సమర్పిస్తారు.. అనేది పూర్వ సంప్రదాయ ప్రకారం ఆనవాయితీ కొనసాగుతుంది. మహా పట్టాభిషేక మహోత్సవంలో పాల్గొనడానికి హైదరాబాదు నుండి హెలికాప్టర్ ద్వారా విచ్చేసిన రాష్ట్ర గవర్నర్ సిపి రాధాకృష్ణన్ కు సారపాక ఐటి గెస్ట్ హౌస్ లో పోలీసు గౌరవ వందనము సమర్పించారు.. శ్రీరామ పట్టాభిషేక మహోత్సవం భద్రాచలంలో అర్చకుల వేద పండితులు భక్త జనం మేళ తాళాల జయ జయ పనుల మధ్య వైభవంగా జరిగింది.. ఉదయం స్వామివారికి సుప్రభాత సేవ, ఆరాధన ,బాల భోగం, నివేదన సేవా కాలం, బలిహరణ, మంగళ శాసనం చేశారు. బద్రుని సన్నిధిలో అర్చకులు వేద పండితులు స్వామివారికి విశేష అభిషేకం నిర్వహించారు.. రాజలాంచనాలతో గోదావరి నుంచి తీర్థ బిందెని తెచ్చారు.ఊరేగింపు తర్వాత కళ్యాణమూర్తులను ఆలయం నుంచి మిథిల స్టేడియం ప్రాంగణంలోకి జయ జయ ధ్వనుల మధ్య తీసుకొచ్చారు. మండపానికి చేరుకున్న స్వామి వారిని అర్చకులు నది జాలాలతో స్వామి వారి పాదాలకు ప్రత్యేక అభిషేకం చేశారు.. వేద పండితులు మంత్రోత్సరణల మధ్య శ్రీరామ మహా పట్టాభిషేకం వేడుకను ఎంతో ఘనముగా ప్రారంభించారు... రాజనీతిని తెలియజేసే రాజదండం, రాజముద్రిక, భక్తుల జయ జయ ధ్వనుల మేల తాళాల మధ్య అందజేశారు.రామదాసు చేయించిన బత్సల పథకం, శ్రీరాముడికి చి%శీ% తాకు పథకం ,సీతకు శ్రీరామ మాడ, చామరం, బంగారు శత్రువు దుష్ట శిక్షణ కోసం రాజఖడ్గాని భద్రాద్రి రాముడికి అందజేశారు. సామ్రాట్ కిరీటాన్ని స్వామివారికి అలంకరించే ఘట్టంతో మహా పట్టాభిషేకం క్రతువు ముగిసింది.. గురువారం భద్రాచలం చేరుకున్న గవర్నర్ సిపి రాధాకృష్ణకు ఎండోమెంట్ కమిషనర్ హనుమంతరావు కలెక్టర్ ప్రియాంక అలా ఈవో రమాదేవిలం ఆధ్వర్యంలో స్వాగతం పలికారు ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఆయనకు అర్చకులు ఆశీర్వచనం ఇచ్చి స్వామి వారి వస్త్రాలు ప్రసాదం జ్ఞాపికను అందజేశారు.. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఐటిఐ జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ముఖ్య వెంకటేశం భద్రాచలం దేవస్థానం ఈవో రమాదేవి ఉన్నారు.

## బొగ్గు గని కార్మికుల సిఎంపిఎఫ్ క్లెయిమ్స్ ఆన్లైన్ ద్వారా సెటిల్మెంట్

### – సి-కేర్ పోర్టల్ లో ఫైనాన్సియల్ మాడ్యూల్ రూపకల్పన

కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్)-బొగ్గు గని కార్మికుల సిఎంపిఎఫ్ క్లెయిమ్స్ ను ఆన్లైన్ ద్వారా సమర్పించే సి -డాక్ సంస్థ అభివృద్ధి చేసిన సి-కెర్స్ పోర్టల్ లో ఫైనాన్స్ మాడ్యూల్ రూపకల్పన చేయుటకు కొరకు కావలసిన విధి విధానాలు, సింగరేణి సంస్థ నుండి కావలసిన సమాచారం కోసం గురువారం సింగరేణి ప్రధాన కార్యాలయ వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో సింగరేణి సంస్థ అధికారులతో సి- డాక్ సిఎంపిఎఫ్ ఉన్నతాధికారులు సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా సింగరేణి డైరక్టర్ (పా) ఆపరేషన్స్ ఎన్.వి.కే. శ్రీనివాస్ హాజరై సమావేశాన్ని ప్రారంభించారు. ఈ సమావేశం లో బొగ్గు గని కార్మికుల మరియు ఉద్యోగుల సిఎంపిఎఫ్ క్లెయిమ్స్ ను త్వరగతిన సెటిల్ చేయుటకు కోల్ ఇండియా అనుబంధ సంస్థల అన్నింటిలో సి-డాక్ సంస్థ, బెంగుళూరు వారి ద్వారా అభివృద్ధి చేసిన సి-కేర్ పోర్టల్ లో సింగరేణి ఉద్యోగుల జీతం నుండి రికవరీ అయిన సిఎంపిఎఫ్ , పెన్షన్ పైకమును ఆన్లైన్ లో నేరుగా సిఎంపిఎఫ్ లెడ్జర్ కార్డ్ లో పోస్టింగ్ చేయటానికి వీలుగా ఫైనాన్షియల్ మాడ్యూల్ రుపోంధించుటకు కావలసిన విధి విధానాలపై సుధీర్ఘముగా చర్చించారు. ఈ ఫైనాన్షియల్ మాడ్యూల్ రుపోంధించుటకు కావలసిన వివరాలను సి- డాక్ ,సిఎంపిఎఫ్ ఉన్నతాధికారులకు, సింగరేణి అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సమావేశం అనంతరం సి- డాక్ , సిఎంపిఎఫ్ ఉన్నతాధికారులు సింగరేణి సంస్థ ఛైర్మన్, మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్ ని వారి ఛాంబర్ లో మర్యాదపూర్వకముగా కలిసి సిఎంపిఎఫ్ క్లెయిమ్స్ ఆన్లైన్ ద్వారా పరిష్కారం జరుగుతున్న విధానాన్ని, ఫైనాన్సియల్ మాడ్యూల్ రూపకల్పన విధివిధానాలను వివరించారు. ఈ నూతన ఫైనాన్సియల్ మాడ్యూల్ రూపకల్పన లో సింగరేణి సంస్థ నుండి కావలసిన ఎలాంటి వివరాలనైనా సింగరేణి సంస్థ అంధించగలదని సంస్థ ఛైర్మన్ , మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సి-డాక్ ఈడి ఎస్.డి.సురర్షన్, సీఎంపిఎఫ్ రీజనల్ కమిషనర్ హరి పచౌరి, జనరల్ మేనేజర్(పర్సనల్) వెల్ఫేర్, ఆర్సి కే.బసవయ్య, జిఎం(పర్సనల్) ఐఆర్, పిఎం బి.హనుమంత రావు, జిఎం(ఐటి) జి.రామ్ కుమార్ రావు, జిఎం(ఎఫ్,ఏ) ఎం.సుబ్బా రావు, సి-డాక్ జాయింట్ డైరక్టర్ మొహిత్ వేద్, ఎం.సిద్దార్ధ, సిఎంపిఎఫ్ఓ అసిస్టంట్ కమిషనర్ ఎం.కనకమ్మ, ఏజిఎం(పర్సనల్) కే.శ్రీనివాస రావు, ఏజిఎం(పర్సనల్)బెనెడిక్ట్ నికోలస్, డిజిఎం(ఐటి) హరి శంకర్, పర్సనల్ మేనేజర్ ముకుంద సత్యనారాయణ , ఫైనాన్స్ మేనేజర్ పి.రాజేశ్వర్, ఈఆర్పి అధికారులు వేణు గోపాల్, కే.ప్రవీణ్, వి.అనీల్ సి-కేర్స్ పోర్టల్ కొ ఆర్డినేటర్ సీతారాం, ఇతర అధికారులు, సిఎంపిఎఫ్ సిబ్బంధి తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక అవసరాల పిల్లలకు అలవెన్సులు పంపిణీ

### – ఫిజియో థెరఫీ క్యాంపు నిర్వహణ

లక్ష్మీదేవి పల్లి,సూర్య(మేజర్ న్యూస్ )-మండలపరిధిలోని శ్రీనగర్ కాలనీ పంచాయతీలోని ఇందిరానగర్ కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు అనుబంధంగా ఉన్న ప్రత్యేక అవసరాల పిల్లల కేంద్రం భవితలో గురువారం ఫిజియోథెరపీ శిబిరాన్ని నిర్వహించారు కేంద్ర ప్రభుత్వ కృత్రిమ అవయవాల తయారీ కార్పొరేషన్ ద్వారా ప్రత్యేక అవసరాల పిల్లలకు మంజూరైన అలవెన్స్ లను జిల్లా విద్యాశాఖ కమ్యూనిటీ మొబైలైజేషన్ ఆఫీసర్ సైదులు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఫిజియోథెరపీ వల్ల జరిగే ప్రయోజనం గురించి సైదులు పిల్లల తల్లిదండ్రులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ఎం జ్యోతిరాణి, ఫిజియోథెరపిస్ట్ రూతమ్మ,ఐ ఆర్ పి టీచర్లు జానకి,స్వప్న, కేర్ టేకర్ రాధిక, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## లంచం తీసుకుంటూ పట్టుబడిన భద్రాద్రి పోలీసులు

ఏప్రిల్ నెల 12వ తేదీ రాత్రి మర్రి సాయి తేజ అను వ్యక్తి తమ ఇద్దరు మిత్రులతో కలిసి భద్రాచల పట్టణంలో పాత బజార్ లో ఉన్న ఒక సుగర్ బస్తాల గోడం నుండి నాలుగు సుగర్ బస్తాలను దొంగిలించి ఒక ఆటలో తీసుక వెలుతుండగా ఆ సమయంలో గమనించిన సిసి కెమెరాల మెయింటినింగ్ చేస్తున్న కానిస్టేబుల్ నెంబర్ 129 శంకర్ వెంటనే పట్టణ పోలీస్ స్టేషన్ ఎస్ఐ శ్రీనివాస్ కు సమాచారం అందించారు.. ఎస్సై ఆదేశాల మేరకు పంచదార బస్తాలు తీసుకు వెళుతున్న ఆటోను మర్రి సాయి తేజను అతని మిత్రులు ఇద్దరిని పట్టణ పోలీస్ స్టేషన్ కు తరలించారు.. కేసు నమోదు కాకుండా ఉండాలంటే మీరు 20 వేల రూపాయలు ఇవ్వాలని పోలీసులు డిమాండ్ చేయగా ఒప్పందం చేసుకోని తర్వాత ఎస్సై శ్రీనివాస్ ఆదేశాల మేరకు మర్రి సాయి తేజ ఆటో తాళాలు పోలీసులు తిరిగి సాయికి ఇచ్చారని ఆటో బయటకి తీసుకువెళ్లినతర్వాత ఒప్పందం కుదుర్చుకున్న మర్రి సాయి తేజ పోలీసులకు 20,000 వేల రూపాయలు లంచం ఇవ్వడం ఇష్టం లేక ఏసీబీ ఖమ్మం డి.ఎస్.పి కి కంప్లీట్ చేశారు.. వెంటనే స్పందించిన ఖమ్మం ఎసిబి డిఎస్పి ప్లాన్ ప్రకారం మ ర్రిసాయి తేజ 20వేల రూపాయలు కానిస్టేబుల్ శంకర్ కు ఇస్తుండగా ఏసిబి వరంగల్ డిఎస్పి సాంబయ్య నేతృత్వంలో లంచం తీసుకుంటున్న కానిస్టేబుల్ శంకరును ఏసీబీ బృందం రెడ్ హ్యాండ్ గా పట్టుకున్నట్లు ఆయన తెలిపారు..వీరికి సహకరించిన శంకర్ శెట్టి శంకర్ కానిస్టేబుల్ ఏవో వన్ , పట్టణ ఎస్ఐ శ్రీనివాస్ ఏ ఓటుగా కర్నాటి నవీన్ కెమెరా టెక్నీషియన్ ప్రైవేట్ వ్యక్తి ఏ3 గా కేసు నమోదు చేసి అదుపులో తీసుకొని అరెస్ట్ చేసి ఖమ్మం తరలిస్తున్నట్లు వరంగల్ ఎసిబి డిఎస్పి సాంబయ్యతెలిపారు...

# లారీ ఢీకొని ద్విచక్ర వాహనదారుడు మృతి





చం(ద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)–లారీ ఢీకొని ద్విచక్ర వాహనదారుడు అక్కడికక్కడే మృతి చెందిన ఘటన గురువారం మండల పరిధిలో చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, ఎన్టీఆర్ జిల్లా, ప్రసాదంపాడు, జమ్మి చెట్టు వీధికి చెందిన ఆతుకూరి శ్రీ కృష్ణ చక్రపాణి (45) గంపలగూడెం నుండి భద్రాచలం కు తన ద్విచక్ర వాహనం స్కూటీ (ఏపీ 39 జె హెచ్ 1163) పై బయలుదేరాడు చం(ద్రుగొండ మండలం అయ్యన్నపాలెం మూలమలుపు వద్ద ఎదురుగా వెళు ్తన్న లారీ (కేఏ 56 5848) ని ఓవర్టేక్ చేస్తుండగా లారీ వెనుక చక్రాల కింద పడి అక్కడికక్కడే మృతిచెందాడు. విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు, కోటి, సురేష్, వెంటనే ఘటనా స్థలానికి చేరుకొని జాతీయ రహదారిపై ట్రాఫిక్ ను క్లియర్ చేశారు. అనంతరం స్థానికులు సహాయంతో మృతదేహాన్ని కొత్తగూడెం ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి కారణమైన లారీని పోలీస్ స్టేషన్ కు తరలించి డ్రైవర్ రామ్ ను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టారు.

# ఆపద్బాంధవుడు అల్లాడి

**-సామాజిక సేవలో ఎప్పుడు ముందే...**

**-సేవలోనే సంతృప్తి ఉంటుందని అంటున్న అల్లాడి పాల్ రాజ్...**

**-పలువురి ప్రశంసలు అందుకుంటున్నా అల్లాడి...**

భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్ )– ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులే మిన్న అంటు ఆయనకుఎంత ఆర్థిక ఇబ్బందులు ఉన్న ప్పటికి, కష్టాల్లో ఉన్న ఎదుటివారిని చూస్తే చలించి పోతాడు. ఆహారం లేక బాధపడుతున్న అనాధలకు ,అభాగ్యులకు , వికలాంగులకు తమ వంతు కొంత సహాయం చేయడమే వంతుగా సామాజిక సావే లక్ష్య%శీ%గా ఎన్నుకున్నాడు.ఆయనే జిల్లా మాల మహానాడు అధ్యక్షులు భద్రాచలం పట్టణం ఏఎంసీ కాలనీకి చెందిన అల్లాడి పౌలు రాజ్... పేదలకు చేయూత.. అందిస్తూ ఈయన సేవా కార్యక్రమాలుచేపట్టి ప్రముఖుల చేత ప్రశంసలు పొందుతున్నారు... తోటి వారికి సహాయం చేయాలన్న సంకల్పంతో ఆయన ఎప్పుడు ముందే ఉంటున్నాడు. అంతే కాకుండ ఆపదలో ఉన్న వారికి ఆర్థిక చేయూతనందించండ%శీ% లో సంతృప్తి మరి దేనిలో ఉండదని చెప్తున్నారు.ప్రభుత్వ ఆసుపత్రులలో రోగులకు పండ్లు పాలు అనాధాశ్రమంలో అన్నదానాలు నిర్వహిస్తూ అనాధలకు, ఆభాగ్యులకు అండగా నిలుస్తున్నారు.. ఈ క్రమంలోనే దళిత ప్రజా సంఘ%శీ% నేతృత్వంలో అనారోగ్యంతో బాధపడుతున్న దుమ్ముగూడెం మండలానికి చెందిన కంచుకోట



వెంకటరావుకు 25 కేజీల రైస్ బ్యాగ్, కూరగాయలు, నిత్యవసర సరుకులు మంచి నూనె, కారము, ఉప్పు, పప్పులు ,టాబ్లెట్లు గురువారం తమ ఇంటి వద్ద ఆయనకు అందించి తన మానవత్వాన్ని చాటుకున్నారు.. ఈ కార్యక్రమంలో దళిత మహానాడు జిల్లా అధ్యక్షుడు పుట్టి రవి దళిత ప్రజాసంఘ జిల్లా అధ్యక్షుడు మల్లాడి జయరాజు నరేష్ గజ్జల శ్రీనివాస్ గొల్లపల్లి శివ అల్లాడి జస్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# అంకమ్మ తిరునాళ్ల గోడ పత్రికలను ఆవిష్కరించిన తెలంగాణ రాష్ట్ర గవర్నర్..




అన్నపురెడ్డిపల్లి,
సూర్య (మేజర్ న్యూస్)– తెలంగాణ రాష్ట్ర గవర్నర్ సిపి రాధాకృష్ణన్ ను గురువారం ఐటీసీ భద్రాచలం అతిథి గృహంలో శ్రీ శ్రీ అంకమ్మ తల్లి దేవాలయ అభివృద్ధి ప్రదాత, హరిహర ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయ పునర్నిర్మాణ వ్యవస్థాపకులు మారగాని శ్రీనివాసరావు మర్యాదపూర్వకంగా కలిసి అంకమ్మ జాతరకు విచ్చేయాలని ఆహ్వానించారు. అనంతరం తిరునాళ్ల ఆహ్వాన గోడ పత్రికను గవర్నర్ ఆవిష్కరించారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో ఈనెల 18 అర్ధరాత్రి నుండి 23వ తేదీ వరకు అత్యంత వైభవంగా శ్రీశ్రీశ్రీ అంకమ్మ తిరునాళ్ల జాతర జరుగుతుందని, ఉమ్మడి ఖమ్మం జిల్లా నలుమూలల నుండి భక్తులు జాతరకు విచ్చేసి అమ్మవారిని దర్శించుకొని మొక్కుబడులు తీర్చుకుంటారన్నారు. 23వ తేదీ అమ్మవారు అగ్నిగుండ ప్రవేశం, బదిగొర్రె, శ్రీ గోపయ్య తిరుపతమ్మ కళ్యాణ మహోత్సవం, సుమారు పదివేల మందికి మహా అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అనంతరం ఆలయ ప్రాముఖ్యతను గవర్నర్ కు వివరించారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి సహకరిస్తానని తెలియజేశారన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ధర్మాదాయ దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, రాజ్ భవన్ సంయుక్త కార్యదర్శి జె భవాని శంకర్, భద్రాచలం రామాలయ కార్యనిర్వాహన అధికారి రమాదేవి, ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త దైవాజ్ఞ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి కోసం అడవి బిడ్డలు గోస

**– బోరు ఏర్పాటు చేయాలని ఎంపీడీవో కి వినతిపత్రం**



చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)–అటవీ ప్రాంతంలో నివాసం ఉంటున్న ఆదివాసి గొత్తికోయలు తాగునీటి కోసం గోస పడుతున్నారు. తమ ప్రాంతంలో ఒక బోరు మంజూరు చేసి మా దాహార్తిని తీర్చాలని గురువారం బెండలపాడు గ్రామ శివారు అటవీ ప్రాంతంలోని ఎర్రబోడులో నివాసం ఉంటున్న గొత్తికోయలు మండల పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. ఎర్రగుడు గ్రామంలో 47 కుటుంబాలు 285 మంది నివాసముంటున్నామని. మాకు తాగనీకి నీళ్లు లేకపోవడంతో పక్కనే ఉన్న ముత్యాలమ్మ చెరువు, అలాగే అడవిలో ఉన్న వాగులో నుంచి చెలమ ద్వారా మంచి నీటిని తెచ్చుకోని తాగటం జరుగుతుందని. ఎండాకాలం కావడంతో అంత దూరం వెళ్ళి మంచి నీళ్లు తెచ్చుకునే లోపు ఎండ తీవ్రతకు అనారోగ్యాల పాలవుతున్నామని. దీంతో బయటికి వెళ్లపోవడంతో కనీసం తాగటానికి కూడా నీళ్ళు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కలుగజేసుకొని మా ప్రాంతంలో ఒక బోరు ఏర్పాటు చేయాలని వేడుకున్నారు.

# విద్యుత్ షాక్ తో దుక్కిటెద్దు మృతి



చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)–విద్యుత్ షాక్ తో దుక్కిటెద్దు మృతి చెందిన ఘటన మండల పరిధిలో చోటు చేసుకుంది. రైతులు గ్రామస్తులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. చంద్రుగొండ మండలం పోకలగూడెం గ్రామానికి చెందిన రైతు బానోతు రాము కు చెందిన దుక్కిటెద్దు గురువారం మేత కోసమని వెళ్లి గ్రామ శివారులో ఉన్న విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ వద్ద మేత మేస్తుండగా ట్రాన్స్ ఫార్మర్ కు ఉన్న సపోర్ట్ వైరుకు ఎద్దు తగలడంతో ఒక్కసారిగా విద్యుత్ సరఫరా అయ్యి అక్కడిక్కడే మృతి చెందింది. ఎద్దు మృతి చెందిన విషయం తెలుసుకున్న రైతు ఘటనా స్థలానికి చేరుకొని చనిపోయిన ఎద్దును చూసి బోరును విలపించాడు. దుక్కిటెద్దు విలువ సుమారు రూ 1,15,000 ఉంటుందని రైతు బానోత్ రాము తెలిపాడు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే జారే ఆది నారాయణ..

దమ్మపేట,సూర్య (మేజర్న్యూస్) – మండలపరిధిలోని సుధా పల్లి గ్రామంలో ఇటీవల మృతి చెందిన కోటగిరి లక్ష్మీబాయమ్మ దశదినకర్మ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ పాల్గొని మృతురాలి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ఆయన సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు ఏఎంసీ వైస్ చైర్మన్ కొయ్యల అచ్యుతరావు, మాజీ సర్పంచ్ కొరస సాగర్ ,రాజేష్,తదితరులు పాల్గొన్నారు.



# మళ్లీ బిజెపి గెలిస్తే పబ్లిక్ రంగ సంస్థలన్నీ అమ్ముడుపోయినట్లే

- బలరాం నాయక్ గెలుపే లక్ష్యంగా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పనిచేయాలి
- మహిళా కాంగ్రెస్ శంఖారావ సభలో మంత్రి తుమ్మల









ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–మే నెలలో జరిగే పార్లమెంటు ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీనీ గెలిపిస్తే దేశంలోని ప్రైవేట్ రంగ సంస్థలన్నీ అమ్ముడు పోయినట్లేనని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జోష్యం చెప్పారు. మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో జరిగిన మహిళా శంఖారావం కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి కనీసం పురుడైన పోసుకోలేదని, ఇప్పుడే ఆరు గ్యారెంటీలను అమలు పరచడం లేదని టిఆర్ఎస్ నాయకులు ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం సబబు కాదని అన్నారు. నిన్న, మొన్న కట్టిన ప్రాజెక్టులు కూలిపోతున్నాయని కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడితే అర్థం పర్థం లేకుండా నవాబ్‌ల కాలంలో నిర్మించిన గేట్లు కాంగ్రెస్ పాలనలో జంగు పడుతున్నాయని హేళనగా మాట్లాడడం వారికి తగదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన వాగ్దానాలన్నీ ఒక్కొక్కటిగా నెరవేరుతూనే ఉన్నాయని, ప్రజలను తప్పుదోవ పట్టించేందుకే టిఆర్ఎస్ నాయకులు వాగ్దానాలు అమలు పరచడం లేదని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. దేశంలో బిజెపి పార్టీ 400 సీట్లను గెలుస్తామంటూ ప్రజలతో మైండ్ గేమ్ ఆడుతున్నారని, ఇదివరకే రెండుసార్లు మోడీ గెలిచి పేద, బడుగు, బలహీనత ప్రజలను మోసం చేశారని ఆయన దుయ్యబట్టారు. దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలన్నీటిని ఒక్కొక్కటిగా ప్రైవేట్ సంస్థలకు అమ్ముతున్నారని, మళ్లీ ఎన్నికల్లో మోడీని గెలిపిస్తే సింగరేణి సంస్థను కూడా ప్రైవేటు సంస్థలకు అమ్మేస్తారని ధ్వజమెత్తారు.

మహబూబాబాద్ లో నేడు జరిగే బలరాం నాయక్ నామినేషన్ సభకు పెద్ద ఎత్తున ఇల్లందు నుండి కార్యకర్తలను తీసుకువచ్చే బాధ్యత నాయకుల పై ఉందని ఆయన గుర్తు చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి టీఆర్ఎస్‌లు లోపాయికార వ్యవహారాన్ని చేస్తున్నాయని, కార్యకర్తలు ఎవరు భయపడవద్దని తుమ్మల అన్నారు. ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ, దేశానికి కాంగ్రెస్ పాలన ఎంతైనా అవసరమని, పేద,బడుగు, బలహీన వర్గాలు బిజెపి ప్రభుత్వ కబంధహస్తాల్లో నలిగిపోతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో మాదిరిగానే ఈ ఎన్నికల్లో కూడా మహిళలే బాధ్యత వహించి బలరాం నాయక్‌నీ గెలిపించాలని ఆయన కోరారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది సోనియా గాంధీ కాబట్టి ముఖ్యంగా మహిళలు ఆమెను ఆదర్శంగా తీసుకొని రాహుల్ గాంధీని ప్రధానిగా చేసే లక్ష్యంతో మహబూబాబాద్ నియోజకవర్గ అభ్యర్థినిగెలిపించి ఆమెకు కానుకగా ఇవ్వాలనీ కోరారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవి లక్ష్మీప్రసన్న మాట్లాడుతూ గత ఎన్నికల్లో కూడా కనకన్న గెలుపు కోసం మహిళలు శక్తి వంచన లేకుండా పని చేశారని, సోనియా, రాహుల్‌లు రూపొందించిన పార్టీ మేనిఫెస్టోను ప్రతి గ్రామంలో ప్రతి ఇంటికి తీసుకువెళ్లి పార్టీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేశారని ఆమె అన్నారు. నరేంద్ర మోడీ పదేళ్ల పరిపాలన కీచక పర్వానికి తెరపడనున్నదని, ప్రజాస్వామ్య విలువలను కాపాడేది ఒక కాంగ్రెస్ పార్టీ ఏనన్నారు. పార్టీ టికెట్ పై ఎప్పుడు చేస్తున్న మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి బలరాం నాయక్ బోలా శంకరుడని, ఆయన దగ్గరకు వెళ్లి ఏ పని అడిగిన తప్పకుండా చేస్తారని ఆమె అన్నారు. ఈ కార్యక్రమానికి ఇల్లందు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డదానియల్ అధ్యక్షత వహించగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోడెం వీరయ్య, ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ అనసూయ, కౌన్సిలర్లు వారా రవి, కోక్కు నాగేశ్వరరావు, ఆజాం, పత్తి స్వప్న, మొగిలి లక్ష్మి, అంకిపాక నవీన్, కాంగ్రెస్ పార్టీ ఇల్లందు నియోజకవర్గ ఇన్చార్జి శ్రీకాంత్ రెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు రవి,పార్టీ మండల అధ్యక్షులు పులి సైదులు, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ సుదర్శన్ కోరి, కార్యదర్శి జాఫర్, నాయకులు సాంబమూర్తి, సూర్యం, చిల్లా శ్రీనివాస్, ఎంపీటీసీ రాము, బాలాజీ నగర్ సర్పంచ్, మాజీ పట్టణ అధ్యక్షులు ఎస్కే జానీ, మహిళా సంఘం నాయకులు గోచికొండ శ్రీదేవి, వెంకటమ్మ,గాలి పల్లి స్వరూప, మేదరి నిర్మల బత్తుల అచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

# యార్లగడ్డను పరామర్శించిన మండల పంచాయతీ కార్మికుల నాయకులు...



దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) – గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స నిమిత్తం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న సిపిఐ పార్టీ జిల్లా కౌన్సిల్ సభ్యులు యార్లగడ్డ భాస్కరరావును గురువారం మండల పంచాయతీ కార్మికుల సంఘం నాయకులు కలసి పరామర్శించారు. ఈ సందర్భంగా అనారోగ్యం నుండి పూర్తిగా కోలుకునే వరకు ఇంటిపట్టునే ఉండి విశ్రాంతి తీసుకోవాలని ఆయనకు తెలిపారు. ఈ క్రమంలోనే కార్మికుల పక్షాన అండ దండగ ఉంటున్న ఏఐటియుసి నాయకుడు యార్లగడ్డ భాస్కరరావు త్వరగా కోలుకోవాలని ఆయనను కలిసిన కార్మిక సంఘం నాయకులు ఆకాంక్షించారు. సంపూర్ణ ఆరోగ్యవంతులుగా మారి పంచాయతీ కార్మికుల ఆశయ సాధనలో మరల పాల్గొనాలని వారు కోరారు. యార్లగడ్డ ను పరామర్శించిన వారిలో కార్మికుల సంఘం మండల అధ్యక్షుడు పందేటి చెన్నారావు, పెంకి ప్రభాకర్, కోరం బాబు,ధర్మరాజు, రాములు, మహిళా నాయకురాలు పాల్గొన్నారు.

## చేయూత ట్రస్టు ఆధ్వర్యంలో గ్రంథాలయానికి నిర్మాణానికి శంకుస్థాపన

బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్)–నిరుపేద విద్యార్థుల చదువులే లక్ష్యంగా మోరంపల్లిబంజర్ గ్రామానికి చెందిన చేయూత ట్రస్టు వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. గురువారం గ్రంథాలయం ఏర్పాటు నిమిత్తం పనులకు ట్రస్టు బాధ్యులు శంకుస్థాపన చేశారు. చేయూత ట్రస్టు ఏర్పాటు చేసిన అనతికాలంలో జిల్లాలో మంచి గుర్తింపు పొంది ప్రజల ఆదరణ పొందుతుందని గ్రామపెద్దలు పేర్కొన్నారు. నిరుపేద విద్యార్థులు ఉన్నత చదువులు చదివేందుకు వేలరూపాయలు ఖర్చుచేసి పుస్తకాలు కొనుగోలు చేయలేని పరిస్థితి ఉందని... చాలామందికి చదువుకోవాలని ఆసక్తి ఉన్నా ఆర్థిక స్థోమత లేకపోవడంతో చదువును మధ్యలోనే నిలిపివేస్తున్నారని ట్రస్టు బాధ్యులు గ్రంథాలయం నిర్మించుకునేందుకు సన్నాహాలు చేసి ఎట్టకేలకు శ్రీకారం చుట్టారని తెలిపారు. ట్రస్టు గౌరవ అధ్యక్షులు కె. వెంకటేశ్వర్లు, చైర్మన్ లక్ష్మీనారాయణరెడ్డిలు మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే అది విద్యవల్లే సాధ్యమవుతుందని భావించి తమ ట్రస్టు ఈ కార్యక్రమం చేపట్టిందని, తమ ట్రస్టుకు ప్రతిఒక్కరూ సహాయ, సహకారాలు అందిస్తూ అభివృద్ధిలో తోడ్పాటుకు చేయూతను అందించడం గొప్ప విషయమన్నారు. గ్రంథాలయాన్ని త్వరలోనే ఏర్పాటు చేసుకుని అందులో అన్నిరకాల పుస్తకాలను అందుబాటులో ఉంచి నిరుపేద విద్యార్థుల పోటీ పరీక్షలకు అవసరమైన అన్ని పుస్తకాలను అందుబాటులో ఉంచుతామని, ట్రస్టు సమిష్టి నిర్ణయంతో ఈ ప్రాంత విద్యార్థులు విద్యలో రాణించేలా కృషిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దివ్య, కైపు సుబ్బిరామిరెడ్డి, మేడం లక్ష్మీనారాయణరెడ్డి, అలవాల సీతారామిరెడ్డి, సారెడ్డి దామోదరరెడ్డి, మేడం పుల్లారెడ్డి, యన్నం వెంకటేశ్వర్లు, బత్తిన కరిమెళ్ల బాబు, పొక్కుల రవి, తమ్మినేని శ్రీనివాసరావు, దారా ప్రతాప్, బాల నాగిరెడ్డి, బిల్లా శ్రీనివాస్, నేస్తం ట్రస్టు చైర్మన్ బత్తుల రామకొండారెడ్డి, చేయూత ట్రస్టు కైపు నాగిరెడ్డి, జక్కిరెడ్డి మల్లారెడ్డి, బి. వెంకట్రామిరెడ్డి, అనీఫ్, బొబ్బల వెంకటరామిరెడ్డి, గాదె నర్సిరెడ్డి, సాయి, బాలు, కామిరెడ్డి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర గవర్నర్ కు కలెక్టర్ ఘనస్వాగతం

బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్) – రాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ కు జిల్లా కలెక్టర్ ప్రియాంక అల గురువారం సారపాకలోని బీపీఎల్ స్కూల్ హెలీప్యాడ్ వద్ద పుష్పగుచ్ఛం అందించి ఘనస్వాగతం పలికారు. తొలుత ఆయన హెలీకాప్టర్ ద్వారా సారపాక బీపీఎల్ స్కూల్ హెలిప్యాడ్ కు చేరుకున్నారు. ఆయనకు కలెక్టర్ తో పాటు పాటు ఎస్పీ రోహిత్ రాజ్, ఐటీడీఏ పీవో ప్రతీకైజైన్ లు పుష్పగుచ్ఛాలు అందించి స్వాగతం పలికారు. అనంతరం అతిథిగృహం వద్ద గవర్నర్ పోలీసు గౌరవ వందనం స్వీకరించి భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి ఆలయానికి ప్రత్యేక కాన్వాయ్ ద్వారా చేరుకుని అక్కడ పూజలు నిర్వహించి పట్టాభిషేక కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## ప్రజలు నిత్యం తిరిగే రోడ్లన్నీ పరిశుభ్రంగా ఉంచాలి

**– మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు**

ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్) – ప్రజలు నిత్యం తిరిగే రద్దీ రోడ్లన్నీ పరిశుభ్రంగా ఉంచాలని పారిశుద్ధ కార్మికులకు ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు దిశా నిర్దేశనం చేశారు. పట్టణంలో గురువారం స్పెషల్ సానిటేషన్ డ్రైవ్ పెట్టి నిత్యం రద్దీగా ఉండే ఆమ్ బజార్ రహదారులన్నీ తెల్లవారుజామునే పారిశుద్ధ్య కార్మికులతో మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి దగ్గరుండి శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా చైర్మన్ దమ్మాలపాటి మాట్లాడుతూ వ్యాపారస్తులు ప్రతి ఒక్కరూ తమ తమ షాపుల ముందు డస్ట్ బిన్ పెట్టుకోవాలని సూచించారు. అందులోచెత్త వేసి సహకరించాలని అన్నారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు పారిశుద్ధ కార్మికులు అహర్నిశలు కృషి చేస్తున్నారని, వారికి పట్టణ ప్రజలందరూ వ్యాపారస్తులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జవాన్లు అంజద్ , ప్రకాష్ , కళ్యాణ్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



# రైతు సమస్యలే అజెండగా ప్రజల్లోకి : ఎంపీ నామ



హైదరాబాద్ లో కేసీఆర్ చేతుల మీదుగా బీఫామ్ అందుకున్న ఖమ్మం ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు

**ఖమ్మం సూర్య ప్రతినిధి:**
బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ గురువారం హైదరాబాద్ లోని తెలంగాణ భవన్‌లో పార్టీ నేతలతో కీలక సమీక్ష నిర్వహించారు. ఎంపీ అభ్యర్థులతో పాటు పార్టీ శాసనసభ్యులు, ఎమ్మెల్సీలు, మాజీ ఎంపీలు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్సీలు, పార్టీ జిల్లా అధ్యక్షులు, జడ్పీచైర్మన్లు, పార్టీ కార్యవర్గ సభ్యులు, ముఖ్యనేతలు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మిగతా అభ్యర్థులతో పాటు ఖమ్మం ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు కు కేసీఆర్ బీఫామ్ అందజేశారు. ఎన్నికల్లో ప్రచారం, అనుసరించాల్సిన వ్యూహంపై నేతలకు, అభ్యర్థులకు దిశానిర్దేశం చేశారు. ప్రధానంగా బస్సు యాత్ర రూట్‌మ్యాప్‌పైన, పార్లమెంట్ ఎన్నికల ప్రచార సరళిపై , వారితో విస్తృతంగా చర్చించారు.సరికొత్త పందా లో పార్లమెంట్ ఎన్నికల ప్రచారం నిర్వహించాలని సమావేశంలో నిర్ణయించినట్లు నామ తెలిపారు. రైతు సమస్యలు అజెండాగా విస్తృతంగా ప్రజల్లోకి వెళ్లాలని కేసీఆర్ దిశా నిర్దేశం



చేశారని తెలిపారు. ఉదయం పూట పొలం బాట పట్టి ఎండిన పంట పొలాలను పరిశీలించిన తర్వాత రోడ్డు షోలు నిర్వహించాలని కేసీఆర్ నిర్ణయించారని చెప్పారు. పలు చోట్ల భారీ బహిరంగ సభలకుకూడా ప్లాన్ చేసినట్లు నామ వెల్లడించారు. ఈ సందర్భంగా ఎన్నికల ఖర్చు కోసం అభ్యర్థులకు నియమావళి ప్రకారం రూ.95 లక్షల చెక్కులను అందజేశారు. ఇంకా ఈ సమావేశంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, జిల్లా కు చెందిన రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఖమ్మం జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధు,ఖమ్మం జెడ్పీ చైర్మన్ లింగాల కమలరాజు, అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు, మాజీ డీసీసీబీ అధ్యక్షులు కూరాకుల నాగభూషణంజిల్లాకు చెందిన మాజీ శాసన సభ్యులు, పార్టీ నాయకులు ఆర్జేసీ కృష్ణ, బొమ్మెర రామ్మూర్తి, పాల్గొన్నారు.



# అధిక ఉష్ణోగ్రతల పట్ల జాగ్రత్తలు పాటించాలి





ఎండ నుండి ఉపశమనం పొందడానికి చల్లని నీరు, మజ్జిగ తీసుకోవాలి

వడదెబ్బ గురించి ప్రజలకు అవగాహన

బోనకల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా. స్రవంతి

**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**
అధిక ఉష్ణోగ్రత వల్ల ఎండ వేడిమి పెరిగి ప్రజలు ప్రమాద వారిని పడే అవకాశం ఉన్నందున మండల ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలని బోనకల్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డా. స్రవంతి అన్నారు. మండల ప్రజలు జ్వరాల బారిన పడకుండా, వడదెబ్బకు గురికాకుండా ఉండేందుకు గురువారం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని చిన్నబీరవల్లి, నారాయణపురం, ముష్టికుంట్ల, చొప్పకట్లపాలెం, కోనారెడ్డి పాలెం గ్రామాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి రోగులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా. స్రవంతి మాట్లాడుతూ రాష్ట్రంలో ఉష్ణోగ్రతల తీవ్రత పెరిగి ఎండ వేడిమి అధికంగా ఉండడంవల్ల ప్రజలు ఎండ తీవ్రతకు గురయ్యే అవకాశం ఉందని ఎండ వేడిమి నుండి రక్షించుకోవడానికి తనకు టోపీ, గొడుగు లాంటివి వాడాలని, ఎక్కువగా చల్లని నీరు, మజ్జిగ, జావా లాంటివి తరచుగా తీసుకోవడం మంచిదని తెలిపారు. ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది నిరంతరం గృహ సందర్శన చేయాలని గ్రామాల్లో ప్రజలకు అకస్మాత్తుగా జ్వరం రావడం విపరీతమైన తలనొప్పి అధిక చెమట దాహం కండరాల నొప్పులు, వాంతులు, విరోచనాలు లాంటి వడదెబ్బ లక్షణాలు కనిపిస్తే ఆలస్యం చేయకుండా ప్రభుత్వ వైద్యశాలకు తీసుకురావాలని సూచించారు. అలాగే ఉపాధి హామీ పథకం పని, వ్యవసాయ పనులు చేసేవారు తప్పనిసరిగా ఆశా కార్యకర్తల నుండి ఓఆర్ఎస్ ప్యాకెట్లు తీసుకొని ఉపయోగించుకోవాలని సూచించారు. ఆనంతరం 5 గ్రామాల్లోని ఉపాధి హామీ కూలీలకు వడదెబ్బ లక్షణాలు నివారణ చర్యలు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించి ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందించారు ఈ కార్యక్రమంలో చిన్నబీరవల్లి స్పెషలాఫీసర్, నాయబ్ తహశీల్దార్ కరుణాకర్ రెడ్డి, మండల పంచాయతీ అధికారి శాస్త్రి, సామాజిక ఆరోగ్య అధికారి శ్రీనివాసరావు, హెల్త్ సూపర్వైజర్లు దానయ్య స్వర్ణమార్త, పంచాయితీ కార్యదర్శులు, మిడ్ లెవెల్ ప్రొవైడర్స్, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

**సత్తుపల్లి, సూర్య టౌన్ న్యూస్**
మండలంలోని గ్రామాల్లో పర్యటించిన ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ పలు కార్యక్రమంలో పాల్గొన్నారు. కాకర్లపల్లి గ్రామంలో చిన్నారి హర్షవర్ధన్ నూతన వస్త్ర అలంకరణ వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే చిన్నారికి దీవెనలు అందించారు . పట్టణానికి చెందిన తెల్లబోయిన లింగయ్య ఐఎంసి ఆయుర్వేదిక్ అండ్ ఫస్ట్ ఎయిడ్ సెంటర్ ను ప్రారంభించారు . పట్టణ పరిధిలోని విజయ మెస్ రోడ్డులో గల శ్రీ చైతన్య టెక్నో కరికులం పాఠశాలలో ఇంటర్నే ప్రైజ్ డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమంలో పాల్గొని ప్రతిభ గల విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. మండలంలోని తాళ్ళమడ కాలనీలో వివాహ వేడుకలో పాల్గొని నవ దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ వైస్ చైర్మన్



తోట సుజలా రాణి, గాదే చెన్నారావు, మానుకోట ప్రసాద్, కమల్ పాషా, కౌన్సిలర్ దూడిపాళ్ళ రాంబాబు,సీ హెచ్ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## కల్లూరు ఆర్డీఓ గా ఎల్. రాజేందర్ గౌడ్



**కల్లూరు, సూర్య మేజర్ న్యూస్(ఏప్రిల్18):**
కల్లూరు ఆర్డీఓ గా ఎల్. రాజేందర్ గౌడ్ గురువారం విధుల్లో చేరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ ని మర్యాదపూర్వకంగా నూతన కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్లో కలిసి పూల మొక్క అందజేశారు.

## లక్ష లక్ష్యం గా కృషి చేయాలి



**సత్తుపల్లి, సూర్య టౌన్ న్యూస్**
ప్రతిరోజు అదనంగా ఒక లక్ష రూపాయలు ఆదాయం తెచ్చే విధంగా డిపోలో ప్రతి ఒక్క ఉద్యోగి కృషి చేయాలని డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి కోరారు. గురువారం డిపోలో మేనేజింగ్ డైరెక్టర్ సజ్జనార్ ఆదేశానుసారం అదనపు ఆదాయం ఒక లక్ష రూపాయలు లక్ష్యం అనే కార్యక్రమాన్ని జెండాను ఎగరవేసి ప్రారంభించారు. అనంతరం ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రస్తుతం డిపోలో ప్రతిరోజు వచ్చే ఆదాయంతో పాటు అదనంగా ఒక లక్ష రూపాయలు లక్ష్యంగా అందరం పనిచేయాలని ఆమె సూచించారు. ఈ ఆర్థిక సంవత్సరం నవంబర్ వరకు ఒక కోటి 82 లక్షల రూపాయలు డిపో లాభాలలో ఉన్నదని ఆమె తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరం చివరి వరకు సుమారుగా రెండు కోట్ల 50 లక్షల రూపాయల లాభాలను అర్జించినట్లు ఆమె వివరించారు. వీటిపిఐఎస్ ద్వారా ప్రయాణికులకు బస్సు ఎక్కడ ఉన్నదో తెలుసుకునే సౌకర్యం కలగడం వలన డిపో వారీగా ఆదాయం పెరిగినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ పీ. విజయశ్రీ, మెకానికల్ ఇంజనీర్ ఎస్ సాహితీ, ఆఫీస్ సూపరిండెంట్ రాములు టి ఐ త్రి పి. సుబ్బారావు , ఏడీసీలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆరు కిలోల గంజాయిని పట్టుకున్న పోలీసులు

పోలీసులు వాహనాల తనిఖీలో పట్టుపడ్డ నలుగురు నిందితులు.

ముగ్గురు మైనర్లు.

**ముదిగొండ(సూర్య,మేజర్ న్యూస్)**
ముదిగొండ మండలం పోలీస్ స్టేషన్ పోలీసులు గురువారం వాహనాలు తనిఖీ చేస్తుండగా టూ వీలర్ పై ఆరుగురు వ్యక్తులు,ముగ్గురు మైనర్లతో కలిసి 6 కిలోల గంజాయిని అక్రమ రవాణా చేస్తుండగా పట్టుకున్నట్లు ఎస్సై జి.నరేష్ తెలిపారు.గురువారం పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ వివరాలు వెల్లడించారు.గంజాయి తరలిస్తూ పట్టుబడ్డ వారిలో ముదిగొండ మండలం సువర్ణ పురం కు చెందిన కొట్టి మధు(22),తోట నవీన్(20),ఖమ్మం దంసలా పురం కాలనీకి చెందిన తోట వినయ్ కుమార్(21),కారేపల్లి కి చెందిన మహమ్మద్ ఖాజా మోహినుద్దీన్(31), ఉన్నట్లు తెలిపారు.వీరి వద్ద నుంచి రూ.1.50 వేలు విలువ చేసే 6 కిలోల గంజాయి,రెండు టూ వీలర్లు,ఆరు సెల్ ఫోన్లను స్వాధీన పర్చుకున్నట్లు చెప్పారు.నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలిస్తున్నట్లు తెలిపారు.నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన ఎస్సై జి.నరేష్,ఏఎస్సై లు సాంబశివరావు, గురునాధం,హెడ్ కానిస్టేబుల్ భాస్కర్ రావు,కానిస్టేబుల్ వెంకన్న,కోటేశ్వరరావు,అంజయ్య,గోపి లను సీపీ సునీల్ దత్ అభినందించారు.



## కొత్త యర్రబోయినపల్లి గ్రామంలో పరామర్శ



**కల్లూరు సూర్య న్యూస్ ఏప్రిల్ (18) :**
మండల పరిధి కొత్త యర్రబోయినపల్లి గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు పొట్రూ సత్యం నివాసం గృహం గురువారం సత్యం గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న సత్తుపల్లి మహిళా శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి, దయానంద్ విజయకుమార్ లు సత్యం నివాస గృహానికి వెళ్లి అక్కడ ఉన్న స్థానిక నాయకులను వారి ఆరోగ్య పరిస్థితిని క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. అటు పిమ్మట వారికి మనో ధైర్యాన్ని నింపారు. ఈ కార్యక్రమం లో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, పసుమర్తి చంద్రరావు, గ్రామ నాయకులు, మాజీ యం పీ టీ సీ సభ్యులు పోట్రు శ్రీనివాసరావు, పోట్రు సత్యం, మండల గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ,గ్రామస్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఓపెన్ డిగ్రీ మొదటి సెమిస్టరు పరీక్ష ఫీజు గడువు మే 6

**కల్లూరు.సూర్య మేజర్ న్యూస్(ఏప్రిల్18):**



డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీ ప్రథమ సంవత్సరం మొదటి సెమిస్టరు పరీక్ష ఫీజు గడువు మే 6 వ తేదీ వరకు కలదని మధిర స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ డాక్టర్ కె. రవికుమార్ గురువారం ఒక ప్రకటన లో తెలిపారు. మే 26 నుంచి జూన్ 1 వరకు జరుగుతాయాని,అలాగే డిగ్రీ ప్రథమ, ద్వితీయ, తృతీయ సంవత్సరాల సప్లమెంటరీ పరీక్ష ఫిజుకు ఏప్రిల్ 26 వ తేది వరకు కలదని, ప్రథమ సంవత్సర పరీక్షలు మే 17 నుంచి 20 వ తేదీ వరకు,మే 17 నుంచి 22 వ తేదీ వరకు తృతీయ సంవత్సర పరీక్షలు, మే 24 నుంచి 29 వ తేదీ వరకు డిగ్రీ ధ్వితీయ సంవత్సర పరీక్షలు జరుగుతాయాని, పరీక్ష ఫీజు ను టి యస్ ఆన్లైన్ లో కానీ, మీసేవ లో కానీ చెల్లించాలని స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ డాక్టర్ కె రవికుమార్ తెలియచేసారు. పూర్తి వివరాలకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల మధిర (094)సెల్ నెంబర్ 7382929694 ను సంప్రదించాల్సిందిగా కోరారు

## మునిసిపల్ చైర్మన్ చేతుల మీదుగా వృద్దురాలకి చేయూత



**సత్తుపల్లి, సూర్య టౌన్ న్యూస్**
యువసేవా సమితి ఆధ్వర్యంలో అనాథ వృద్ధురాలికి గాయత్రి పెయింట్స్ నిర్వాహకులు శివ సహాయం మేరకు నెలకు సరిపడా నిత్యవసర సరుకులు, వారానికి సరిపడా కూరగాయలు, 25కేజీల బియ్యం, పరుపు, పాదరక్షలు చీర సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ కుసంపూడి మహేష్ చేతుల మీదగా అందించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ కుసంపూడి మహేష్ మాట్లాడుతూ యువసేవ సమితి చాలా కార్యక్రమాలు చేస్తూ అనేక ప్రశంసలు పొందుతుంది. ఈ యువ సేవా సమితి సభ్యులకు నా పూర్తి సహకారం ఉంటుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో యువ సేవాసమితి వ్యవస్థాపకులు జొన్నలగడ్డ రాజు, కిష్టారం యువ సేవా సమితి అధ్యక్షుడు తీగవరపు కేశవరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఉబ్బన దుర్గాప్రసాద్ , పూర్వకంటి శ్యామ్, మల్లెల వెంకీ, పుట్ట అఖిల్, తీగవరపు చరణ్ రెడ్డి, మధు తదితరులు పాల్గొన్నారు..

# పెళ్లి రోజు పురస్కరించుకొని గో గ్రాసం వితరణ

**వైరా. సూర్యమేజర్ న్యూస్:**
గోవులను పూజించడం వల్ల మంచి జరుగుతుందని మారుతున్న కాలానికి అనుగుణంగా గోవుల సంఖ్య తగ్గిపోతున్నదని వాటి యొక్క సంఖ్యను పెంచవలసిన బాధ్యత ప్రతి ఒక్కరు పైన ఉన్నదని అందులో భాగంగానే సత్యసాయి సేవా సమితి వారి ఆధ్వర్యంలో నూతనంగా వైరాలోని వేద పాఠశాల వద్ద గోశాలను ఏర్పాటు చేయడం జరిగిందని అందులో దాతలు సహాయంతో కొన్ని గోవులను ఏర్పాటు చేయడం జరిగిందని లయన్స్ క్లబ్ వైరా అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్ర రావు అన్నారు. లయన్స్ క్లబ్ వైరా వారి ఆధ్వర్యంలో లయన్ కొణతాలపల్లి వెంకటసుబ్బారావు కోటేశ్వరి పెళ్లిరోజును పురస్కరించుకొని వారి దాతృత్వంతో గోశాల యందు గోవులకు అవసరమైన గోగ్రాసం, రెండు నెలలకు అవసరమైన ( శెనగ చెక్క, మినప పొట్టు, పెసర పొట్టు, పది కేజీల బెల్లం)వస్త్రాల తో పాటుగా అయ్యగారు దంపతులకు లినూతన వస్త్రాలు బహుకరించడమైనది. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు, కోశాధికారి చింతలపూడి వెంకటేశ్వరరావు, మీల్స్ అండ్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజు



నాగేశ్వరరావు, తాడికొండ రాము, చింతోజు సీత, కన్యదారి హనుమాయమ్మ, శ్రీనివాసరావు వేద పాఠశాల గురువులు కుమారస్వామి రాధిక, పెనుగొండ రిషి వర్ష, మాదినేని రాము, వేద పాఠశాల శిష్య బృందం తదితరులు పాల్గొని పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేసినారు.

# నేడు బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు నామినేషన్



### ఎంపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు నామినేషన్ కార్యక్రమంను విజయవంతం చేయండి

### మధిర బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు, అసెంబ్లీ ప్రభారీ విష్ణు వరద్ధన్ రెడ్డి

**మధిర, సూర్య మేజర్ న్యూస్:**
నేడు బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు నామినేషన్ కార్యక్రమంలో ప్రతి పోలింగ్ బూత్ స్థాయి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలిరావాలని బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు, అసెంబ్లీ ప్రభారీ విష్ణు వరద్ధన్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం స్థానిక బిజెపి కార్యాలయంలో అసెంబ్లీ పరిధిలో ఉన్న మండల అధ్యక్షులు,జిల్లా స్థాయి నాయకుల తో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతు నేటి బిజెపి ఎంపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు నామినేషన్ కార్యక్రమం లో పోలింగ్ బూత్ ల నుండి కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొని విజవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో బీజేపీ జిల్లా కార్యదర్శి చిలువేరు సాంబశివరావు అధికారప్రతినిధి రామిశెట్టి నాగేశ్వరరావు మండలాల్ల అధ్యక్షులు పాపట్ల రమేష్, గుండా చంద్రశేఖర్ రెడ్డి, విరపనేని అప్పారావు, ఆలస్యం వీరప్రసాద్, నూతక్కి నరసింహారావు సీనియర్ నాయకులు మద్దినేని వెంకటేశ్వర్లు ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి జంపాల రవి దళిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కోట సికిందర్ కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి, పుప్పాల చంద్రమౌళి యువమోర్చ జిల్లా కార్యదర్శి కాసిని నాగభూషణం పట్టణ ప్రధాన కార్యదర్శి బియ్యవరపు రామకృష్ణ కొండా గోపి దోర్నాల రవీంద్ర, గరిడేపల్లి వేణు మండల మరియు బూత్ స్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు,

# సూక్ష్మ పరిశీలకుల పాత్ర అత్యంత ప్రధానం

**ఖమ్మం, సూర్య బ్యూరో ఏప్రిల్ 18:**
లోకసభ సాధారణ ఎన్నికలలో భాగంగా సూక్ష్మ పరిశీలకుల పాత్ర అత్యంత ప్రధానమని లోకసభ ఎన్నికల జిల్లా స్థాయి మాస్టర్ శిక్షకులు, జిల్లా ఉపాధికల్పన అధికారి కె. శ్రీరామ్ తెలిపారు. గురువారం జిల్లా స్థాయి మాస్టర్ శిక్షకులు, ఎల్డిఎం శ్రీనివాస రెడ్డి తో కలిసి నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సూక్ష్మ పరిశీలకుల (మైక్రో అబ్జర్వర్) శిక్షణ కార్యక్రమాన్ని చేపట్టి, సూక్ష్మ పరిశీలకులకు విధులపై అవగాహన కల్పించారు. లోకసభ ఎన్నికల నిమిత్తం 270 మంది సూక్ష్మ పరిశీలకులను నియమించినట్లు ఆయన అన్నారు. సూక్ష్మ పరిశీలకులు ఎన్నికల ప్రక్రియలో కళ్లు, చెవుల వంటి వారని, ఎలాంటి అవాంతరాలకు చోటు లేకుండా ఎన్నికల విధులను సమన్వయంతో నిర్వహించాలని సూచించారు. అనుక్షణం అప్రమత్తంగా ఉంటు, పోలింగ్ ప్రక్రియను గమనిస్తూ, ఎలాంటి సమస్యలు, ఇబ్బందులు ఉన్న సంబంధిత రిటర్నింగ్ అధికారి దృష్టికి తీసుకెళ్లాలన్నారు.

ఈ సందర్భంగా పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా సూక్ష్మ పరిశీలకులకు విధుల గురించి అవగాహన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి మాస్టర్ శిక్షకులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు మదన్ గోపాల్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# తొలిరోజు తొలి నామినేషన్

**ఖమ్మం, సూర్య బ్యూరో ఏప్రిల్ 18 :**
ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గంలో తొలి రోజు ఒక నామినేషన్ స్వీకరించినట్లు ఖమ్మం రిటర్నింగ్ అధికారి వి.పి. గౌతమ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

17- ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో ఆధార్ పార్టీ తరఫున కుక్కల నాగయ్య ఒక సెట్ నామినేషన్ పత్రాలు దాఖలు చేశారని ఖమ్మం పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



# ప్రాణాలు తీస్తున్న సింగరేణి

**శైలో బంకర్ దుమ్ముకు మరో ప్రాణం పోయింది**

**తన ప్రాణానికి సింగరేణి వల్లననేని ముప్పని వాపోయిన మృతుడు**

**సత్తుపల్లి,సూర్య మేజర్ న్యూస్:**
సింగరేణికి మరొకరు బలయ్యారు.తన ఆరోగ్యం క్షీణించటానికి సింగరేణి నుండి వెలువడుతున్న దుమ్ము,దూళి కారణమని ,తమ గ్రామంలో అందరి పరిస్థితి ఇలానే ఉందని, తమ ఉసురు సింగరేణి తీస్తుందని వాపోయాడు.వివరాల్లోకి వెళ్ళితే మండల పరిధిలోని కిష్టారం గ్రామం అంబేద్కర్ కాలనీకి అతి సమీపాన అక్రమంగా ,అనుమతులు లేకుండా నిర్మించిన శైలోబంకర్ (ట్రైన్ లోడింగ్ పాయింట్) నుండి వెలువడే కాలుష్యంతో,ఊపిరితిత్తులు పాడై అనారోగ్యానికి గురైన పాలకుర్తి దాసు అనే వ్యక్తి గురవారం మృతి చెందాడు.దాసు మృతితో గ్రామంలో విషాద



చాయలు అలుముకున్నాయి.సింగరేణి ఏర్పడిననాటి నుండి కాలనీలో అనేక రకమైన అనారోగ్య సమస్యలు వచ్చాయని, నెల రోజులకు ఒకరు మృత్యువాత పడుతున్నారని ఆందోళన చెందుతున్నారు. రానున్న రోజుల్లో మా పరిస్థితి ఏమిటని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం స్పందించి కాలనీకి తగు న్యాయం చేయాలని,తక్షణమే అక్రమ నిర్మాణమైన శైలో బంకర్ ను తొలగించాలని,లేదా తమకు సింగరేణి వారు పునారావసం కల్పించాలని ఇక తాము చూస్తూ ఊరుకోమని, త్వరలోనే సింగరేణి సి.ఎం.డి ని కలిస్తామని స్పందించకపోతే హైవే దిగ్బందం చేస్తామని హెచ్చరించారు.

# 50 రోజుల పాటు మజ్జిగ వితరణ కార్యక్రమ వద్దిరాజు నిఖిల్





**ఖమ్మం సూర్య మేజర్ న్యూస్ :**
గాంధీ చౌక్ ఆంజనేయ స్వామి విగ్రహం దగ్గర వచ్చి పోయే బాటసారల కోసం మజ్జిగ స్టాల్ ను దాతల సహకారంతో ఏర్పాటు చేశారు . ఈ కార్యక్రమాన్ని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర కుమారుడు నిఖిల్ చేతుల మీదుగా ప్రారంభించారు . అనంతరం వచ్చిన అతిధిని ఆలయం చైర్మన్ వేములపల్లి వెంకటేశ్వరరావు వారి సతీమణి సామ్రాజ లక్ష్మి మరియు కమిటీ సభ్యులు అందరూ కలిసి శాలువతో సత్కరించి బాబా ప్రతిభను బహుకరించారు . నేటి నుండి 50 రోజులపాటు కొనసాగుతుందని పేర్కొన్నారు . ప్రతిరోజు 1200 మందికి మజ్జిగ వితరణ జరుగుతుందని అన్నారు . ఈ రోజు దాతలు వేములపల్లి వెంకటేశ్వరరావు – సామ్రాజ లక్ష్మి

# టీపీబీఎల్ ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ తిలకించిన తుంబూరు దయాకర్ రెడ్డి






**ఖమ్మం సూర్య ప్రతినిధి:**
మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి పర్యటనలో భాగంగా ఖమ్మం రూరల్ మండల పరిధిలోని కరుణగిరి వద్ద అల్లె సాయికిరణ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన టీపీబీఎల్ ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ కు వెళ్లి క్రికెట్ పోటీల్లో ఆడుతున్న ఆటగాలలో నూతన ఉత్తేజం పరిచి ప్రోత్సహించారు . అలాగే ప్రధమ , ద్వితీయ, తృతీయ బహుమతులకు సంబంధించిన తోపీలను ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో 48వ డివిజన్ అధ్యక్షుడు బోజెడ్ల సత్యనారాయణ, మాజీ కౌన్సిలర్ సింగం అంజయ్య , జహీర్ , ఆరీఫ్ , ఉపేందర్ , నవీన్ , బి. వెంకటేశ్వర్లు , ఏనుగుల మహేష్ , లింగస్వామి తదితరులు పాల్గొన్నారు .

# ఇ వి యం ల రవాణా కు పకడ్బందీ కార్యాచరణ చేపట్టాలి





**జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ వి పి గౌతమ్**

**ఖమ్మం, సూర్య బ్యూరో ఏప్రిల్ 18:**
లోకసభ సాధారణ ఎన్నికలకు ఇవిఎం ల రవాణాకు పకడ్బందీ కార్యాచరణ చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. గురువారం జిల్లా ఎన్నికల అధికారి, నూతన కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో అధికారులతో ఇవిఎం ల రవాణా, స్ట్రాంగ్ రూం ల ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నూతన కలెక్టరేట్ లోని ఇవిఎం ల గిడ్డంగి నుండి, సెగ్మెంట్ల వారిగా కేటాయించిన ఇవిఎంలను ఆయా సెగ్మెంట్లలో ఏర్పాటుచేసిన స్ట్రాంగ్ రూం లకు రవాణా చేయాలన్నారు. రవాణాకు 15 ఆర్టీసీ డిజిటి వాహనాలను ఏర్పాటు చేయాలన్నారు. రవాణాలో జాగ్రత్తలు పాటించాలని, కలెక్టరేట్ గోడౌన్ లో లోడ్ పిదప, వాహనం గమ్యస్థానంలో ఆగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వాహనాల్లో ఇవిఎంల లోడింగ్ కు కార్యాచరణ చేయాలన్నారు. ఖమ్మం, పాలేరు సెగ్మెంట్లకు ఖమ్మం గ్రామీణ మండలం పొన్నెకల్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాల, వైరా సెగ్మెంట్ కి వైరా లోని సాంఘీక సంక్షేమ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాల, మధిర సెగ్మెంట్ కి మధిర పాలిటెక్నిక్ కళాశాల, సత్తుపల్లి సెగ్మెంట్ కి సత్తుపల్లి లోని జ్యోతి నిలయం హైస్కూల్ లలో ఇవిఎం గోడౌన్ స్ట్రాంగ్ రూంల ఏర్పాటు జరుగుతున్నట్లు, ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. మే 12 న సెగ్మెంట్లలో ఏర్పాటుచేయు డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలకు పోలింగ్ సిబ్బంది కొరకు ప్రత్యేక ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేయాలన్నారు. ఎన్నికల్లో వినియోగించే బస్సు డ్రైవర్ లకు ఓటు వినియోగానికి ఫారం–12 డి లు ఇచ్చి, పోస్టల్ బ్యాలెట్ కు ఏర్పాట్లు చేయాలన్నారు. సెక్టార్ అధికారులకు వాహనాల ఏర్పాటు చేయాలన్నారు. వేసవి దృష్ట్యా వడగాల్పులపై అవగాహనకు బస్సుల్లో పోస్టర్లు ప్రదర్శించాలని, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, శిక్షణ సహాయ కలెక్టర్ మిర్నల్ శ్రేష్ఠ, జిల్లా రెవిన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, జిల్లా రవాణా అధికారిణి ఆఫ్రీన్, జిల్లా కోశాధికారి సత్యనారాయణ, ఆర్టీసీ డిప్యూటీ ఆర్ఎం పవిత్ర, కలెక్టరేట్ ఏవో అరుణ, ఎంవిఐలు వరప్రసాద్, వెంకట రమణ, కలెక్టరేట్ సూపరింటెండెంట్ లు మదన్ గోపాల్, రాంబాబు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు రామావత్ కస్నా అనారోగ్యంతో మృతి

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్:**



మండల పరిధిలోని బాలాజీ నగర్ తండా గ్రామపంచాయతీ శివారు రమణ తండా కు చెందిన కాంగ్రెస్ ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు రామావత్ కస్నా 75 సంవత్సరాలు గత కొంతకాలం నుండి అనారోగ్యంతో బాధపడుతూ గురువారం ఆయన స్వగ్రామంలో మృతి చెందారు మృతుని సతీమణి రామావత్ కైక రెండు పర్యాయాలు వెదుళ్ల చెరువు గ్రామపంచాయతీ సర్పంచ్ సర్పంచిగా పనిచేసే సమయంలో సతీమణికి చేదోడు వాదాడుగా అండగా ఉంటూ ఉమ్మడి గ్రామపంచాయతీగా ఉన్న వెదుళ్ల చెరువు గ్రామాభివృద్ధికి ఎంతో కృషి చేశారు మృతునికి ముగ్గురు కుమారులు కుమార్తె కలదు కస్నా మృతి వార్త తెలుసుకున్న మండల కాంగ్రెస్ నాయకులు వెదుళ్ల చెరువు సర్పంచ్ బైరి మౌనిక మహేష్ గుగులోత్ వీరన్న నాయి బ్రాహ్మణ మండల కమిటీ అధ్యక్షులు ఆలేటి రాములు సిపిఎంఎల్ మాస్ లైన్ నాయకులు పులిగుజ్జ వెంకటస్వామి యడ్లపల్లి నవీన్ రిటైర్డ్ విఆర్ఓ కమతం బాబు కస్నా భౌతికాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు వారి కుటుంబ సభ్యులకు మనోధర్యం కల్పించారు.

# రామిషెట్టి మనోహర్ ను పరామర్శించిన ఆర్ జే సి కృష్ణ



**ఖమ్మం సూర్య మేజర్ న్యూస్**
హైదరాబాద్ లోని ఓ ప్రవేట్ ఆసుపత్రి లో అనారోగ్యంతో చికిత్స పొందుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు రామిశెట్టి మనోహర్ ను బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుండాల కృష్ణ డీసీసీబీ మాజీ చైర్మన్ కురాకుల నాగభూషణం తో కలిసి గురువారం పరామర్శించారు.ఈసందర్భంగా కృష్ణ మనోహర్ ఆరోగ్య పరిస్థితి నీ కుటుంబ సభ్యులను,వైద్యులను అడిగి తెలుసు కున్నారు. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్ల ను కోరారు.త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం లో కుటుంబ సభ్యులు రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# భానుడి భగభగతో విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ పేలి గడ్డివాము దగ్ధం

**మంటలు ఆర్పిన పంచాయతీ సిబ్బంది**

**ఖమ్మం ప్రతినిధి/కారేపల్లి సూర్య మేజర్ న్యూస్:**
సింగరేణి కారేపల్లి మండలంలోని సూర్య తండ గ్రామం నుండి ఎన్టీఆర్ నగర్కు వచ్చే మార్గం మధ్యలో రైల్వే గేట్ సమీపంలో వ్యవసాయ మోటార్లకు వచ్చే విద్యుత్ 11 కెవి ట్రాన్స్ఫారం ఎండ 43 డిగ్రీల పైగా భాను భగభగ మండే ఉష్ణోగ్రత ఉండడంతో ట్రాన్స్ ఫార్మర్ షార్ట్ సర్క్యూట్ వల్ల మంటలు చెలరేగి పక్కనే ఉన్న ఓ రైతు గడ్డివాము మంటలు అంటుకోవడంతో గ్రామస్తులు విద్యుత్ అధికారులకు సమాచారం ఇవ్వడంతో స్పందించడం లేదని తెలిపారు.గ్రామపంచాయతీ సిబ్బందివాటర్ ట్యాంక్ తో మంటలను ఆర్పారు.విద్యుత్ సరఫరా నిలిపివేశారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం కారణంగానే ఈ సంఘటన జరిగిందని గ్రామస్తులు తెలియజేస్తున్నారు.



# ఎన్నికల వ్యయ పరిశీలన పారదర్శికంగా చేపట్టాలి

## వ్యయపరిశీలుకులు అరుణ్ ప్రసాత్ కృష్ణ స్వామి, శంకర్ నంద్ మిశ్రా

**ఖమ్మం, సూర్య బ్యూరో ఏప్రిల్ 18:**
ఎన్నికల వ్యయ పరిశీలన పారదర్శకంగా చేపట్టాలని ఎన్నికల వ్యయ పరిశీలకులు అరుణ్ ప్రసాత్ కృష్ణస్వామి, శంకర నంద్ మిశ్రాలు అన్నారు. గురువారం వ్యయ పరిశీలకులు, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ తో కలిసి లోకసభ సాధారణ ఎన్నికలను పురస్కరించుకుని నూతన కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూం, మీడియా సర్టిఫికేషన్ అండ్ మీడియా మానిటరింగ్ కేంద్రాన్ని తనిఖీ చేశారు. కేంద్రాల్లో చేపడుతున్న చర్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, డబ్బు, మద్యం, ప్రలోభాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టినట్లు తెలిపారు. నిఘాకు ఏర్పాటుచేసిన ఫ్లయింగ్ స్క్వాడ్, ఎస్ఎస్టీ టీములని కంట్రోల్ రూమ్ ద్వారా పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. నిఘా బృందాలకు సిసి కెమెరాలు, జిపిఎస్ ట్యాగ్ సిస్టం అమర్చి, కంట్రోల్ రూం లో ఏర్పాటు చెందిన స్క్రీన్ల ద్వారా పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు. సి-విజిల్, 1950 టోల్ ఫ్రీ ఫిర్యాదులు స్వీకరించి, వాటి పరిష్కారానికి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. గురువారం నాటికి సి-విజిల్ ద్వారా 38 ఫిర్యాదులు, 1950 టోల్ ఫ్రీ ద్వారా 64 ఫిర్యాదులు రాగా పరిష్కరించినట్లు ఆయన తెలిపారు. మీడియా సర్టిఫికేషన్ & మీడియా మానిటరింగ్ కమిటీ ద్వారా రాజకీయ పార్టీలు, అభ్యర్థుల ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మాధ్యమాలు, సోషల్ మీడియా ద్వారా ప్రచారంపై పర్యవేక్షణ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రచార ఖర్చును అభ్యర్థుల ఎన్నికల ఖర్చుగా పరిగణిస్తూ చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన అన్నారు. ఈ సందర్భంగా నగరపాలక కమీషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణ సహాయ కలెక్టర్ మిర్నల్ శ్రేష్ఠ, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, సిపిఓ ఏ. శ్రీనివాస్, అధికారులు తదితరులు ఉన్నారు.





# నేడు బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు నామినేషన్

## కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ ర్యాలీని జయప్రదం చేయండి: బీజేపీ నేతల పిలుపు





**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**
భారతీయ జనతా పార్టీ (బీజేపీ) అభ్యర్థి తాండ్ర వినోద్ రావు నామినేషన్ ను పురస్కరించుకుని శుక్రవారం నాడు (ఏప్రిల్ 19న) ఖమ్మం పట్టణానికి వస్తున్న కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ ర్యాలీకి అధిక సంఖ్య లో హాజరై జయప్రదం చేయాలని పార్టీ నాయకులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మోడీ జీని మూడో సారి ప్రధానిగా చేయాలని ఉవ్విళ్ళూరుతున్న ప్రజల ఆకాంక్షకు తగినట్లు ర్యాలీ కోసం భారీ ఏర్పాటుచేసినట్టు పార్టీ అభ్యర్థి వినోద్ రావు ఖమ్మంలో తన క్యాంపు కార్యాలయంలో గురువారం నాడు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో చెప్పారు. ఉదయం నామినేషన్ ప్రక్రియ ఉంటుందని, సాయంత్రం 2.30 నుంచి జరిగే ర్యాలీలో పాల్గొందుకు రాజ్ నాథ్ ప్రత్యేక ఛాపర్ లో ఖమ్మం వస్తున్నారని తెలిపారు. సర్దార్ పటేల్ స్టేడియం దగ్గర ప్రారంభమయ్యే ర్యాలీ టూ టౌన్ పోలీస్ స్టేషన్, అంబేద్కర్ సెంటర్, మయూరిసెంటర్ మీదుగా పెవిలియన్ గ్రౌండ్ కు చేరుకుంటుందని తెలిపారు. ఇందుకోసం రెండు వేల మందితో కళాబృందాలు పాల్గొంటాయని చెప్పారు. జడ్ పీ సెంటర్, మయూరి సెంటర్ లలో రాజ్ నాథ్ సింగ్ ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తారని వెల్లడించారు. రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, తమిళనాడు-కర్ణాటక రాష్ట్రాల బీజేపీ కో-ఇంచార్జ్ పొంగులేటి సుధాకర్ రెడ్డి , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు, క్లస్టర్ ఇన్చార్ మార్తినేని ధర్మారావు, పార్లమెంట్ ప్రభారీ శ్రీకాంత్, కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర రావు, పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ భద్రాద్రి-కొత్తగూడెం అధ్యక్షులు రంగా కిరణ్ తదితరులు పాల్గొంటున్నారని తెలిపారు. ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో నిన్నటి వరకూ తన పర్యటనలు పూర్తయ్యాయని, ప్రజలు బీజేపీకి విస్పష్టంగా నీరాజనం పలుకుతున్నారని వినోద్ రావు చెప్పారు. గల్లీలో ఎవరున్నా ఢిల్లీలో మాత్రం నరేంద్ర మోడీ మాత్రమే అధినేతగా ఉండాలని ప్రజలు కోరుకుంటు న్నారని చెప్పారు. ఆయన ప్రధానమంత్రి గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత పెరిగిన దేశ ప్రతిష్ట, అయిదు వందల సంవత్సరాలనుండి పరిష్కారం కానీ అయోధ్య రామమందిరం నిర్మాణం, ఇతర అన్ని విషయాలను ప్రజలందరూ పరిగణనలోకి తీసుకుని ఒక నిచ్చితాభిప్రాయానికి వచ్చారని అయన తెలిపారు. దేశం రామ రాజ్యంగా ఉండాలన్న , అభివృద్ధిలో ఇంకా ముందుకు సాగాలన్న రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో నరేంద్ర మోడీ సారధ్యంలోని బీజేపీ కి ఓటు వేయాలని ఖమ్మం ప్రజలు నిర్ణయించుకున్నారని అన్నారు. ఈ సారి ఖమ్మంలో కమల వికాసం ఖాయమని ఖమ్మం జిల్లా బీజేపీ అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ అన్నారు.. విద్యావంతుడు, స్వచ్ఛమైన చరిత్ర గలిగిన వినోద్ రావు ప్రజాదరణ రోజురోజుకూ పెరిగిందని అన్నారు. రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ- కాంగ్రెస్ కు ఓటువేస్తే వృధా అవుతుందని ,పదేళ్ల పాలనలో బీ ఆర్ ఎస్ రాష్ట్రాన్ని భ్రష్టు పట్టిస్తే, ఇచ్చిన హామీలు తప్పి ప్రజలను కాంగ్రెస్ ఘోరంగా మోసం చేసిందని అన్నారు.ఈ కార్యక్రమం లోపట్టణ నాలుగో డివిజన్ కార్పొరేటర్ దొంగల సత్యనారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సన్నె ఉదయ్ ప్రతాప్, వీరెల్లి లక్ష్మయ్య, దుద్దుకూరి వెంకటేశ్వర్లు, శ్యామ్ రాథోడ్, చావా కిరణ్, బోళ్ల బిక్షపతి పాల్గొన్నారు.

# "జనజాతర" సభాస్థలం ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న మంత్రి తుమ్మల



**ఖమ్మం, సూర్య ప్రతినిధి..**
మహబూబాబాద్ వేదికగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సారధ్యంలో నేడు జరగబోయే కాంగ్రెస్ జనజాతర మహాసభ మరియు పార్లమెంట్ అభ్యర్థి నామినేషన్ ప్రక్రియ తరుణంలో అన్నీతానై నడిపిస్తూ, జరుగుతున్న ఏర్పాట్లను దగ్గరుండి నిశితంగా పరిశీలిస్తున్న మహబూబాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు .ఆయన వెంట స్థానిక శాసనసభ్యులు మురళీనాయక్ ,పార్లమెంట్ అభ్యర్థి శ్రీ పోరిక బలరాం నాయక్ ,కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

## జిల్లా కు చేరుకున్న ఎన్నికల వ్యయ పరిశీలకులు



**ఖమ్మం, సూర్య బ్యూరో ఏప్రిల్ 18:**
లోకసభ సాధారణ ఎన్నికలను పురస్కరించుకుని జిల్లాకు కేటాయించిన ఇద్దరు వ్యయ పరిశీలకులు అరుణ్ ప్రసాత్ కృష్ణస్వామి, శంకర నంద్ మిశ్రాలు గురువారం జిల్లాకు చేరుకున్నారు. వ్యయ పరిశీలకులకు నూతన కలెక్టరేట్ కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ స్వాగతం పలికి పూలమొక్కలు అందించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు విధులు నిర్వహించనున్నట్లు వారు ఈ సందర్భంగా తెలిపారు.

# మొదలైన నామినేషన్ల ప్రక్రియ

**సూర్య ప్రతినిధి ఖమ్మం:**
లోక్ సభ సాధారణ ఎన్నికలను పురస్కరించుకుని ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ గురువారం ఎన్నికల నోటిఫికేషన్ జారీచేశారు. దేశవ్యాప్తంగా మొత్తం ఏడు దశల్లో పార్లమెంటు ఎన్నికలు జరుగుతుండగా తెలంగాణలో నాలుగో దశలో మే 13న ఎన్నికలు జరగనున్నాయి నోటిఫికేషన్ జారీ కావడంతో నామినేషన్ల స్వీకరణ మొదలైంది ఖమ్మం లోక్ సభ నియోజకవర్గానికి రిజిస్టర్ పార్టీ ఆదార్ తరపున కుక్కల నాగయ్య నామినేషన్ దాఖలు చేశారు

# మెట్లు, విద్యుత్ సౌకర్యం లేక ఆర్వోబీ పై ప్రయాణీకుల అవస్థలు



ప్రమాదాలకు నిలయంగా మారిన కూడలి



## కూడలిలో రింగ్ ఏర్పాటు చేయాలని ప్రజల వేడుకోలు

**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**
బొనకల్ రైల్వేగేటు వలన గంటల తరబడి వాహనాలు నిలిచి పోతున్నాయని, ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వారి సమస్యను పరిష్కరించేందుకు గాను నాడు 2008లో ఈ రైల్వేగేటు మీదుగా ఆర్వోబీ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. దాదాపు 24 కోట్ల వ్యయంతో 2011 సం,, నాటికి ఆర్వోబీని పూర్తి చేసి ప్రయాణీకులకి ఉపయోగంలోకి తీసుకొచ్చారు. కాని ఆర్వోబీ పై వేసిన రోడ్డు నిర్మాణ పనులల్లో నాణ్యతా ప్రమాణాలు సరిగ్గా పాటించలేదనే ఆరోపణలున్నాయి. అది నిజమే అన్నట్లుగా రోడ్డు పై గుంతలు ఏర్పడి చువ్వలు బయట పడ్డాయి. దీనికి తోడు ఆర్వోబీ పై విద్యుత్ లైట్లు ఏర్పాటు చేయనందున వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు.

**ఆర్వోబీ కి మెట్ల నిర్మాణం లేదాయే...**
ఆర్వోబీ పై మెట్లు ఏర్పాటు చేయనందున రైల్వేట్రాక్ దాటి వెళ్లాల్సి రావడంతో, ఆ సమయంలో రైళ్ల రాకపోకల వలన ప్రజల ప్రాణాలకు ప్రమాదం పొంచి ఉంది. రైల్వేట్రాక్ కి రెండు వైపులా ప్రభుత్వ కార్యాలయాలు ప్రైవేటు సంస్థలతో పాటు వ్యాపార సముదాయాలు విస్తరించి ఉండటంతో నిత్యం తమ పనుల కొరకు రైల్వే ట్రాక్ దాటుతూ రాకపోకలు సాగించడం నిత్యకృత్యంగా మారింది. ఆర్వోబీకి ఆనాడే మెట్లు ఏర్పాటు చేసి ఉంటే రైల్వే ట్రాక్ దాటి వెళ్లాల్సిన పని ఉండేది కాదు. కాని తప్పనిసరి పరిస్థితి కావడంతో ప్రమాదం అని తెలిసినా అవసరాల కొరకు ఈ మార్గం గుండా రాకపోకలను కొనసాగిస్తున్నారు. ఈ ఆర్ఓబికి ఇరువైపులా మెట్ల నిర్మాణం చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

**ఆర్వోబి పై విద్యుత్ సౌకర్యం కూడా...**
జగ్గయ్యపేట - వైరా ప్రధాన రహదారి లోని బోనకల్ లోని ఆర్వోబీ ఎగువ నుండి దిగువ వరకు బ్రిడ్జిపై విద్యుత్ సౌకర్యం నేటి వరకు లేకపోవడంతో నిత్యం రాత్రి వేళల్లో ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇప్పటివరకు జరిగిన ప్రమాదాలలో మృతి చెందిన వాహనదారుల తోపాటు తీవ్ర గాయాలు పాలై హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న బాధితులు ఉన్నారు. సినిమా హాల్ కూడలి వద్ద రెండు సర్వీసు రోడ్లు, బోనకల్ టు ఆళ్లపాడు రోడ్డు మార్గంలో వేళ్లే వాహనాలన్ని సినిమా హాల్ ఎదుట కూడలిలో ఒకేచోట కలుస్తుండటంతో రాత్రి వేళల్లో నిత్యం రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో అన్ని వాహనాలు ఒకేచోట కలుస్తుండటంతో ప్రమాదాలకు నిలయంగా మారింది. ఆర్వోబి పై రాత్రి వేళల్లో విద్యుత్ సౌకర్యం కల్పిస్తే ప్రమాదాలు తగ్గుతాయని ప్రజలు భావిస్తున్నారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించి ఆర్వోబీకి మెట్లు, విద్యుత్ సౌకర్యంతో ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.